# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 229 | వరంగల్ | శుక్రవారం, 05 జూన్ 2026 | పేజీలు : 02


## హరీష్ రావుకు ఎర్రబెల్లి శుభాకాంక్షలు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.హరీష్ రావు నివాసానికి వెల్లిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హరీశ్ రావుకు శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు పరిపూర్ణ ఆరోగ్యంతో, సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆకాంక్షించారు.

# సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ప్రారంభం

- **ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**
- **కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు పట్ల కేంద్రం నిర్లక్ష్యం**
- **కేటీఆర్ సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు**



**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** తెలంగాణ అభివృద్ధికి అదనంగా ఒక్క రూపాయి తీసుకురాలేని సిగ్గులేని దద్దమ్మ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ జూన్ 1నుండి ప్రారంభం అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. నూతన రైల్వే ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కూడా కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. ఈ డివిజన్ పరిధిలో అపారమైన బొగ్గు నిల్వలు, అటవీ సంపద, జల వనరులు, సారవంతమైన భూములు ఉన్నాయని అన్నారు.

గత 12ఏళ్లుగా తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించడం లేదని అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే ప్రధాని మోడీకి, బీజేపీ పార్టీకి ఇష్టం లేదని ఆరోపించారు. అందుకే తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించడమే బీజేపీ పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ పట్ల నిజంగా వివక్ష లేకుంటే వెంటనే కాజీపేట రైల్వే డివిజన్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తెలంగాణ ద్రోహి అని సంభోదించడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు. అధికారం పోయిందనే అక్కసుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా స్థాయి, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఇండియా కార్యక్రమానికి హాజరు కావాలి

### మంత్రి సీతక్కను ఆహ్వానించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి




**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూన్ నెలలో ప్రారంభం కానున్న "ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఇండియా" (WETA) కార్యక్రమానికి హాజరు కావాలని సంబంధించిన ఆహ్వాన పత్రికను టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఆహ్వాన పత్రిక అందజేశారు. మేరకు హైదరాబాదులో క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిశారు. హైదరాబాదులో మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడేలా పలు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని మంత్రి సీతక్కని ఆహ్వానించారు..ఈ భేటీలో మహిళా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత తదితర అంశాలపై కూడా చర్చించారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







## మహిళా శక్తి ఫెర్టిలైజర్ షాపులు ప్రారంభం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మహిళల ఆర్థిక సాధికారతకు, రైతులకు నాణ్యమైన ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంతో పాలకుర్తి మండలంలోని గూడూరు, చెన్నూర్, విష్ణుపురం, ఈరవెన్ను, వావిలాల గ్రామాల్లో మహిళా శక్తి ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ నాయక్, సర్పంచ్‌లు మాచర్ల స్వరూప పుల్లయ్య , కారుపోతుల శ్రీనివాస్ గౌడ్ , బాలగాని రజిత యాకయ్య గౌడ్ , వల్లెపు అనూష రవి , గాదరి కుమార్ , ఇలవెళ్లి విమలమ్మ హాజరై షాపులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా శక్తి ఫర్టిలైజర్ షాపుల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కారుపోతుల వెంకటేశ్వర్లు గౌడ్ , ఎంఏఓ , గ్రామ ప్రజాప్రతినిధులు, సీసీలు శోభ, యాదగిరి ఉమా, ఏఈఓలు, జీపీఓలు, వీవోఏలు, మహిళలు, రైతులు ,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల సాధికారత, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా శక్తి ఫర్టిలైజర్ షాపులు మరో కీలక అడుగుగా నిలుస్తాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## తొర్రూరు(జె) కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా మహేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని తొర్రూరు గ్రామంలో, నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు . గ్రామ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా గోనే మహేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోనె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండల నాయకులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఐలేని యాకయ్యను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం గ్రామానికి చెందిన ఐలేని యాకయ్య ఇటీవల హైదరాబాద్‌లో మిత్రుని ఇంటి వద్ద ఉన్న మామిడి చెట్టు ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో వెన్నెముకకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని శ్రీకర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి హాస్పిటల్‌కు వెళ్లి యాకయ్యను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారి వెంట, చందా నరేష్ ఉన్నారు.

# కొడకండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కొడకండ్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి పాటుపడతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి తెలిపారు. కొడకండ్ల మండలానికి చెందిన ముఖ్య నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం సహకారంతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.మండల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని కొనియాడారు.ఈ సమావేశంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, డీసీసీ కార్యదర్శి భిక్షపతి, నాయకులు సతీష్ వెంగళ్ రావు, అందే యాకయ్య, సునీల్ రెడ్డి, మధు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాకేష్ యాదవ్, రవీందర్, శ్రీనివాస్, ఉప్పలయ్య, మురారి శెట్టి అంజయ్య, శ్రీను, సుమన్ మరియు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌసల్యా వైద్య చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్‌వోసీ..

### బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలం జీబీ తండ గ్రామానికి చెందిన గూగులోత్ కౌసల్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గూగులోత్ కౌసల్య వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం ద్వారా రూ.3 లక్షల విలువైన ఎల్‌ఓసి ని మంజూరు చేయించి అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వయంగా అధికారులతో మాట్లాడి చికిత్స ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సహాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని గ్రామస్తులు అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరవేసేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

## సాక్షి విలేకరి లక్ష్మీపతిని పరామర్శించిన ఝాన్సీరాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జనగాం జిల్లా దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన సాక్షి పాత్రికేయులు నల్ల లక్ష్మీపతి గత పదిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం అందరికీ తెలిసిందే. ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ కు టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెళ్ళి లక్ష్మీపతిని పరామర్శించారు.యాక్సిడెంట్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వ్యక్తిగతంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకోచ్చే పాత్రికేయులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని,అలాంటి వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ప్రమాదం నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341